జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 7 జూన్ 2026 సంపుటి : 14 సంచిక : 276 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




వెయ్యి విద్యుత్ బస్సులున్న సంస్థగా టీజీఎస్ఆర్టీసీ ఘనత

ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్‌ల సరసన నిలిచిన తెలంగాణ

1,040కి చేరుకున్న బస్సుల సంఖ్య.. వచ్చే ఏడాదిలో 3,500కు చేరే చాన్స్

# త్వరలో 2,200 బస్సులు

**హైదరాబాద్:**
తెలంగాణ ఆర్టీసీ అరుదైన మైలురాయిని అధిగమించింది. వెయ్యికిపైగా విద్యుత్ బస్సులున్న సంస్థగా రికార్డులకెక్కింది. ఇప్పటివరకు దేశంలో ఢిల్లీ 4,286 విద్యుత్ బస్సులు, మహారాష్ట్ర 4,001, కర్ణాటక 1,989, గుజరాత్ 1,041 తర్వాత వెయ్యికిపైగా విద్యుత్ బస్సులున్న ఐదో రాష్ట్రంగా నిలిచింది. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 1,040 ఎలక్ట్రిక్ బస్సులున్నాయి. ఇటీవలే 60 విద్యుత్ బస్సులు రోడ్డెక్కడంతో ఈ ఘనత సాధించింది. దేశంలో విద్యుత్ బస్సుల సంఖ్య పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్--1 (ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యూఫాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఇన్ ఇండియా) పథకం కింద తొలిసారి హైదరాబాద్‌కు 40 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేసింది. ఒక్కో బస్సుపై రూ. కోటి వరకు సబ్సిడీ ఇచ్చింది. టెండర్ దక్కించుకున్న ఓ ప్రైవేట్ సంస్థ ఈ ఏసీ బస్సులను నడుపుతోంది. ప్రస్తుతం అవి పుష్పక్ పేరుతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నడుస్తున్నాయి. గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిలో ఈ బస్సులను ఆర్టీసీకి అద్దెకిచ్చారు. కిలోమీటర్‌కు నిర్ధారిత మొత్తాన్ని ఆర్టీసీ ఆ సంస్థకు అద్దె చెల్లిస్తుంది. అలాగే ఫేమ్--2 పథకం కింద మరో కంపెనీ టెండర్ దక్కించుకున్నప్పటికీ సాంకేతిక సమస్యలు తలెత్తి ఆ బస్సులను సరఫరా చేయలేదు. ఆ తర్వాత జీసీసీ పద్ధతిలో ఆర్టీసీ టెండర్లు పిలిస్తే పుష్పక్ బస్సులు తిప్పుతున్న కంపెనీ దక్కించుకుంది. ఆ టెండర్ కింద 500 ఎలక్ట్రిక్ బస్సులు సరఫరా చేయాల్సి ఉండగా దశలవారీగా 440 సరఫరా చేసింది. చివరి విడత 60 బస్సులు ఇటీవలే అందజేసింది. ఇక హైదరాబాద్ వెలుపల కూడా ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలన్న ఉద్దేశంతో నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం (ఎన్ఈబీపీ) పథకం కింద ఆర్టీసీ కేంద్రానికి దరఖాస్తు చేసింది. దీనికింద ఢిల్లీకి చెందిన ఓ ప్రైవేటు సంస్థ జీసీసీ పద్ధతిలో సరఫరా చేసేందుకు 500 బస్సుల కాంట్రాక్టు పొందింది.

బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా

## సమన్వయంతో పని చేయాలి



- మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- బిఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా పవిత్ర సాగర్ నియామకం
- కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించిన సబితా రెడ్డి, కార్తీక్ రెడ్డి

3

## ముష్కిన్ చెరువును కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలు

### హైడ్రా కమిషనర్ ను కలిసి అభినందలు తెలిపిన స్థానికులు

**రాజేంద్రనగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి)**
రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి విలేజ్ లోని ముష్కిన్ చెరువును కాపాడిన హైడ్రాకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయానికి వచ్చి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ని కలిసి అభినందించారు. కబ్జాల పాలవుతున్న చెరువును కాపాడి సకల జీవకోటికి ప్రాణం పోశారంటూ పేర్కొన్నారు. చుట్టూ ఎత్తయిన అపార్ట్మెంట్లు.. మధ్యలో ఉన్న ఏకైక చెరువు కబ్జాల పాలవుతోందని తామంతా ఆందోళన చెందామని.. హైడ్రా చెరువును రక్షించడంతో ఊపిరిపోసుకున్నామన్నారు. 52.20 ఎకరాల పరిధిలో ఉన్న చెరువులో 35.10 ఎకరాలు కబ్జాలకు గురి అయిపోతుంటే హైడ్రా రంగంలోకి దిగి కాపాడింది అని అన్నారు. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో గుడిసెలు వేయించి ఆ స్థలాన్ని కాజేయాలనుకున్న వారి ప్రయత్నాలకు హైడ్రా అడ్డుకట్ట వేసిందన్నారు. 52.20 ఎకరాల మేర చెరువును అభివృద్ధి చేసి పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు హైడ్రాను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతూ హైడ్రాను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు వరాలుగా నగర చెరువులను ఇవ్వాలని చూడడం అభినందనీయమన్నారు. చెరువుల ఆక్రమణలు తొలగించే హైడ్రా లాంటి వ్యవస్థ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. ఈ చెరువును కాపాడాలని సంతకాల సేకరణ చేపట్టడమే కాదు కొన్నేళ్లుగా పోరాడుతున్నామని.. ఆ పోరాట ఫలితం హైడ్రా ద్వారా సాకారం అయ్యిందని నార్సింగ్ ప్రాంత



నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. ముష్కిన్ చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారించి ఆ మేరకు ఫెన్సింగ్ వేయడం.. హైడ్రా అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు.

రక్తదానం జీవన వరం-

## కార్మిక సంక్షేమం సమాజానికి బలం



- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు,ఈటల రాజేందర్
- మన రక్తం ఒకరి జీవితాన్ని కాపాడుతుంది.మన సేవ ఒక కార్మికుడి భవిష్యత్తును మార్చుతుంది
- సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయం
- ఆర్భాటాలకు దూరంగా సమాజ సేవకు అంకితమైనకార్యక్రమాలు

4

# పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

-లబ్ధిదారులు అపోహలు నమ్మొద్దు

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**తాండూరు**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తాండూరు పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూమ్ పంపిణీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రత్యేక సమీక్షా నిర్వహించారు. ఇట్టి సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రాండమైజేషన్ ద్వారా ఇండ్ల కేటాయింపులు ఉంటాయని తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు.తాండూర్ పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి సుమారు 8333 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.ప్రస్తుతం 1001 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం 581 ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ ఎమ్మెల్యే వివరించారు.ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.ర్యాండమైజేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఉన్నట్లు అయితే మాత్రమే ఇండ్ల కేటాయింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హత లేకుండా ఇండ్ల కేటాయింపు జరిగిందని తెలిసిన పక్షంలో ఫిర్యాదులను స్వీకరించి మరో దఫా విచారణ చేపడతామని కలెక్టర్ గుర్తు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లు,మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ , హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాథోడ్ దశరథ సింగ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల వేతనాలు నిలిపివేతపై ఆగ్రహం

## మర్పల్లి ఘటనలో గాయపడిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

### డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 6(ప్రజా జ్యోతి):** ప్రస్తుతం సర్పంచ్‌లు, పలు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు విడుదల చేయడంలో జరుగుతున్న ఆలస్యంపై మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు గత సంవత్సరం డిసెంబర్ 22న బాధ్యతలు స్వీకరించినప్పటికీ, వారికి ఇవ్వాల్సిన నెలకు రూ.6,500 గౌరవ వేతనం ఐదు నెలలుగా అందలేదని ఆయన పేర్కొన్నారు. ఒక్కో సర్పంచ్‌కు సుమారు రూ.32,500 బాకీ ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 62,000 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఉపాధి సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇస్తున్నామని చెప్పే ప్రభుత్వం ఈ సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇక మర్పల్లి మండల కేంద్రంలో జరిగిన స్లాబ్ కూలిన ఘటనను డా. ఆనంద్ దురదృష్టకరంగా పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు కావడం విచారకరమని, బాధితులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గాయపడిన వ్యక్తికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ప్రమాదకర భవనాలపై పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం ఉందని విమర్శించిన ఆయన, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గతంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా భవనాల సంస్కరణలు చేపట్టామని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల భద్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. సర్పంచ్‌లు, ఉద్యోగులకు వేతనాలు విడుదల చేయకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంటుందని, ఇది ప్రభుత్వానికి రాజకీయంగా కూడా ఇబ్బందులు తలెత్తించే అవకాశముందని ఆయన హెచ్చరించారు.

## ప్రభుత్వ భూములలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులు బోద్ధం శ్రీశైలం యాదవ్



ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న శ్రీశైలం యాదవ్



**రాజేంద్రనగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ భూములలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బోద్ధం శ్రీశైలం యాదవ్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 241,244 లో ఉన్న ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని శనివారం శంషాబాద్ తహసీల్దార్ అమర్ లింగం గౌడ్ కు వినతి పత్రం అందజేసిన పెద్ద షాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోద్ధం శ్రీశైలం యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 241, 244 సర్వే నెంబర్లను ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంత భాగాన్ని కబ్జా చేసి అందులో బౌన్సర్లను పెట్టుకొని మరీ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అక్కడ పోయి అడిగిన గ్రామస్తులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోలేదు అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి, అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.

## ఓటమి నుంచే గెలుపు నేర్చుకోవాలి

ఏరోసిటీ డిల్లీ పబ్లిక్ స్కూల్లో స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవంలో మంత్రి వాకిటి శ్రీహరి



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** శనివారం హైదరాబాద్ శివారులోని ఏరోసిటీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో అట్టహాసంగా స్విమ్మింగ్ పూల్, రన్నింగ్ ట్రాక్, మినీ ఫుట్ బాల్ కోట్ ప్రారంభోత్సవ వేడుకలు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర క్రీడా,యానిమల్ హస్బెండరీ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ శివసేనారెడ్డి, అగ్రికల్చర్ ఉ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాకేష్ చంద్ర అగర్వాల్, కన్హ శాంతివనం ఓఎస్డీ ఫర్ డీమ్డ్ టు బి యునివర్సిటీ డాక్టర్ నర్సిరెడ్డి టీచర్ ఎమ్మెల్సీ, డిల్లీ పబ్లిక్‌స్కూల్స్ గ్రూప్ ఛైర్మన్ మల్క కొమరయ్యగారి ఆధ్వర్యంలో వేడుకలు జెండా ఊపి స్విమ్మింగ్ పూల్, రన్నింగ్ ట్రాక్, మినీ ఫుడ్ బాల్ కోర్ట్ ను ప్రారంభించిన మంత్రి శ్రీహరి, మిగతా ప్రముఖులు స్విమ్మింగ్ రన్నింగ్ కాంపిటేషన్ లలో ఉత్సాహంగా పాల్గొన్న పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తామన్నారు మంత్రి వాకిటి శ్రీహరి. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు మానసిక పరిపక్వతను ఇస్తాయన్నారు.శనివారం హైదరాబాద్ శివారులోని ఏరోసిటీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో స్విమ్మింగ్ పూల్, రన్నింగ్ ట్రాక్, మినీ ఫుట్ బాల్ కోట్ ను ఎమ్మెల్సీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గ్రూప్స్ ఛైర్మన్ మల్క కొమరయ్య , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ శివసేనారెడ్డి, అగ్రికల్చర్ ఉ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాకేష్ చంద్ర అగర్వాల్, కన్హాశాంతావనం ఓఎస్డీ ఫర్ డీమ్డ్ టు బి యునివర్సిటీ డాక్టర్ నర్సిరెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు చాలా అదృష్టవంతులన్న మంత్రి వాకిటీ.. మా కాలంలో ఆడుకుందామంటే కొట్టేవారనీ.. ఇప్పుడు తల్లిదండ్రులే దగ్గుండి గ్రాండ్ కి తీసుకెళ్లి ఆటలు ఆడేలా ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. చదువుల్లో గానీ, క్రీడల్లో గానీ విద్యార్థులు మనసు పెట్టి ప్రయత్నిస్తే విజయం మీ ముందు బానిసవుతుందన్నారు. ఈరోజుల్లో ఫొటోల కోసం యువత ప్రయాసపడుతోందన్న ఆయన.. మీ ఫొటో ఇతరులు డీపీలుగా పెట్టుకునే కష్టపడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శరత్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీ -ప్రైమరి విద్యను అంగన్వాడీలకే అప్పగించాలి

-అంగన్వాడి టీచర్ల డిమాండ్

-తహశీల్దార్ ఎంఈఓ కు వినతిపత్రం అందజేత





**బషీరాబాద్ జూన్ 6 ప్రజా జ్యోతి :** ప్రీ- ప్రైమరీ విద్యా నిర్వహణ బాధ్యతలను అంగన్వాడి టీచర్లకు అప్పగించాలని కోరుతూ శనివారం బషీరాబాద్ మండలం తాహశీల్దార్ సాహిదాబేగం మండల విద్యాధికారికి అంగన్వాడి టీచర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ప్రాథమిక విద్యతోపాటు పోషకాహారం ఆరోగ్య సమరక్షణ మానసిక వికాసానికి సంబంధించిన సేవలను అంగన్వాడి కేంద్రాల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల ద్వారానే కొనసాగిస్తే చిన్నారులు సమగ్ర అభివృద్ధికి మరింత దోహద పడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లకు తగిన శిక్షణ అనుభవం ఉన్నందున ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ బాధ్యతలను వారికే అప్పగించాలని కోరారు. ఈ మేరకు తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ ఎంఈఓ కు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ యూనియన్ వికారాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ బాలమణి, అంగన్వాడి టీచర్స్ శోభారాణి,వాణిశ్రీ , మొగులమ్మ లలిత, లక్ష్మి,వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి నిధులు ఇవ్వండి

**-తాండూరు ఎమ్మెల్యేను కలిసిన అల్లాపూర్ సర్పంచ్ చెన్నప్ప**



**తాండూరు జూన్ 6 ప్రజా జ్యోతి:-** గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని శుక్రవారం రోజు అల్లాపూర్ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప, గ్రామ పెద్దలు పలువురు వార్డు సభ్యులు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ తదితర పనులకోసం నిధులు కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గ్రామంలో ఏ సమస్య వచ్చిన పరిష్కరించ డంతోపాటు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం తప్పనిసరిగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలోగ్రామ ఉప సర్పంచ్ కే . శ్రీనివాస్,గ్రామ ముఖ్య నాయకులు గోపాల్ రెడ్డి, రహీం , వెంకటయ్య, మల్లారెడ్డి (చింటూ పటేల్) , వడ్డె రమేష్ , వడ్డె శ్రీనివాస్, యువ నాయకులు బుర్రి శ్రీనివాస్ , యాదగిరి గౌడ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పఉన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకే అన్నదాన కార్యక్రమం చేస్తున్నాం

హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** చందానగర్ పరిధిలోని గంగారం ప్రాంతంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం నిరుపేదలకు ఆశాకిరణంగా మారింది.ఆకలితో అలమటిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు, పాదచారులకు,వివిధ షోరూంలలో పనిచేస్తున్న కార్మికులకు ఉచితంగా భోజనం అందించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శనివారం వేల మందికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.సేవా భావంతో ముందుకు సాగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా హోప్ పౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి ఆహారం అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నె అపర్ణ,అన్నె సందీప్, భాస్కర్, మధుసూదన్ రెడ్డి, మల్లేష్, విష్ణు మూర్తి, రవి, పీటర్, మారం ప్రసాద్, శంకర్, షర్ఫుద్దీన్, కిరణ్, విజయ్, సంతోష్, ప్రకాష్, దత్తు, సురేష్, నక్క శ్రీను తదితర హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం వస్తే చాలు.. రోడ్డు చెరువే!

స్థానికులకు ఇబ్బందులు -- పరిష్కారం కోరుతున్న దుకాణదారులు





**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని జాతీయ రహదారిలోని విజేత హాస్పిటల్ ముందు ఉన్న ప్రధాన రహదారి వర్షం పడితే చాలు చెరువును తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం మద్యాహ్నం కురిసిన వర్షానికి రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా, భారీ వర్షం వచ్చినా రోడ్డుపై నీరు నిండిపోవడం జరుతుందని, ఈ సమస్య చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ జాతీయ రహదారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సమీప దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్లే వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోతోందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి నిల్వ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

## దంచి కొట్టినవాన-రైతుల్లో ఆనందం

**విత్తనాలు నాటిన రైతులకు తొలి పలకరింపు**



**బషీరాబాద్ జూన్ 6 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఈదురు గాలులు ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది గత కొన్ని రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వాన ఊరటనిచ్చింది ముందస్తుగా విత్తనాలు నాటిన రైతులు ఈ తొలి వర్షంతో ఆనంద వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా పొలాల్లో తేమ పెరిగి విత్తనాలు మొలుకెత్తేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు రైతులు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా మంచి వర్షాలు కురిస్తే వ్యవసాయ పనులు మరింత వేగవంతంగా అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాలలో కురిసిన వర్షం రైతుల్లో కొత్త ఉత్సవాన్ని నింపిందని స్థానికులు పేర్కొన్నారు.

## ప్రజల సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం

చెంగోల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సదస్సు

గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషిస్తా

గ్రామ సర్పంచు నర్సమ్మ





**తాండూరు జూన్ 6 ప్రజా జ్యోతి :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారని గ్రామ సర్పంచ్ నర్సమ్మ గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలంలో విద్యుత్ సమస్య ఎదురైనా, గ్రామంలో మంచినీటి సమస్య వంటి సమస్యలను పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందే విధంగా ఎప్పటికప్పుడు తగు సమాచారం అందజేస్తామన్నారు . వారం రోజులలో ప్రారంభం కానున్న పాఠశాలలో మౌలిక సదుపాయాల ను కల్పించేందుకు కృషి చేస్తానని గుర్తు చేశారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతోపాటు ఏ సమస్య వచ్చినా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటానని అన్నారు .అదేవిదంగా చింతామణి పట్నం లో గ్రామ సర్పంచ్ మౌనిక ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత,పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సప్ప, కిష్టప్ప, ఎంపిఓ వినయ్ కుమార్, పలు శాఖలకు చెందిన అధికారులు, డ్వాక్రా సంఘం మహిళలు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి



**రాజేంద్రనగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా పవిత్ర సాగర్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అందజేశారు. కొత్వాల్ గూడ 119వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చిలకమర్దములు ఉపాధ్యక్షులుగా హనుమంతు ముదిరాజ్, గుంటి చరణ్, పెదిరిపాటి మురళి గౌడ్, రాచమల్ల కార్తీక్, కార్యనిర్వాక కార్యదర్శులుగా కొండ సుదర్శన్ గౌడ్, రమేష్ రాథోడ్, కావలి సతీష్, సంయుక్త కార్యదర్శిగా గుంటి బాలులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. డివిజన్ యూత్ అధ్యక్షుడిగా జీవి. పవిత్ర సాగర్, ప్రధాన కార్యదర్శిగా సాయి గౌడ్, ఉపాధ్యక్షులుగా పెదిరిపాటి శివ గౌడ్, చంద్రశేఖర్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొండ దీపక్ గౌడ్, అరుణ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా పగడాల ప్రవీణ్ గౌడ్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా కొమ్మూరి విజయ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మల్లేష్, సతీష్ యాదవ్, బిక్షపతి లలో నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించే ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అదేవిధంగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్లు బుచ్చిరెడ్డి రాచమల్ల జయసింహ,శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, నాయకులు రాజేందర్, పరమేశ్వరి, మల్లేష్ ముదిరాజ్, హరికృష్ణ, వెంకటరెడ్డి, వినయ్, అరవింద్, యాదగిరి, ఫాతిమా, నందిని తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# బండి రమేష్ పాదయాత్ర





**కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో కాలనీవాసులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ విస్తృత పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ కాలనీవాసులు బండి రమేష్ కి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శించిన బండి రమేష్ కి కాలనీవాసులు, పెద్దలు, అసోసియేషన్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తమ సమస్యలను వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన బండి రమేష్ ప్రతి గల్లీలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "గత పదేళ్లుగా గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో భారీగా ఖర్చు చేశామని చెప్పుకుంటోంది. అయితే ఇంకా కాలనీల్లో ఇన్ని సమస్యలు ఉండటానికి కారణమేంటి?" అని ప్రశ్నించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల దుస్థితిపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రస్తుతం అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును 60 అడుగులకు విస్తరించడం, అలాగే మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై బండి రమేష్ మాట్లాడుతూ, సమస్యలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి ప్రజలందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలోని డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని, రోడ్ల అభివృద్ధికి అవసరమైన పనులను త్వరలో ప్రారంభించేలా కృషి చేస్తామని తెలిపారు. అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును ప్రభుత్వం ఇప్పటికే 40 అడుగుల రహదారిగా మంజూరు చేసిందని, ఇందుకు సుమారు రూ.1 కోటి నిధులను కూడా కేటాయించినట్లు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. "నేను మళ్లీ పాదయాత్రకు వచ్చే సమయానికి బాలాజీ నగర్‌లో ఒక్క సమస్య కూడా మిగలకుండా చూడాలి" అని అధికారులకు, ప్రజలకు సూచించారు. ఈ పాదయాత్రలో కాలనీవాసులు, పెద్దలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి రమేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రా రాజేశ్వరరావు 112 వ జయంతి వేడుకలు





**శేరిలింగంపల్లి,జూన్ 06 (ప్రజాజ్యోతి):** చంద్ర రాజేశ్వర రావు 112వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం హైదరాబాద్ కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) విగ్రహానికి చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె. నారాయణ, సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజ ఎంపీన, ఐఏఎస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ ప్రసంగిస్తూ -కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో,భారత జాతీయ స్వాతంత్ర ఉద్యమంలోనూ, తెలంగాణ సాయిధ పోరాటం లోను, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలించడంలో చంద్ర రాజేశ్వర్ రావు నిర్వహించిన పాత్ర ప్రముఖమైనదని,రాజ్యాంగ,ప్రజాస్వామ్య, లౌకికవాద రక్షణకు మరియు దేశ సమైక్యతకు కృషిచేసిన గొప్ప మానవతావాది చంద్ర రాజేశ్వరరావు అని తెలిపారు. మూడు దశాబ్దాల పైగా ప్రారంభించబడిన సి ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు- హైదరాబాదులో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ దేశంలోనే అత్యంత పేరు ప్రతిష్టలు సంపాదించి 150 మంది సీనియర్ సిటిజనులకు ఆశ్రమం కల్పించామని; సి ఆర్ ఫౌండేషన్ తరపున ఒక మహిళ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మరియు సిఆర్ పాలి క్లినిక్ , ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, విశాలమైన గ్రంథాలయం,కార్యకలాపాలు విజయవంతంగా నడుస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గుంటూరులో నాలుగు ఎకరాల్లో, గూడూరు లో ఒక ఎకరం విస్తీర్ణంలో సి ఆర్ ఫౌండేషన్ పేరుతో ఓల్డ్ ఏజ్ హోమ్, ఆర్ఫన్స్ చిల్డ్రన్ హోం లు నిర్మించబోతున్నట్లు తెలిపారు. కడపలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హోమ్ నీ వచ్చే నెల నుంచి ప్రారంభించడం జరుగుతోందని తెలిపారు. సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన, ఐఏఎస్ మాట్లాడుతూ... చంద్ర రాజేశ్వర్ రావు దేశం మొత్తం గర్వపడే విధంగా కృషి చేశారని,ఆయన ప్రజల కొరకు ఎన్నో త్యాగాలను చేశారని,ఆయన పేరిట వున్న చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ చేస్తున్న సామాజిక సేవలను ప్రశంసించారు. సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సామాజి సేవా సంస్థలన్నింటినీ ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కె.అజయ్ కుమార్, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి చెన్నకేశవరావు, ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె రజిని,మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన,వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు తమ్మారెడ్డి తాన్య,యన్.రాజేంద్ర రావు,మల్లంపాటి వెంకటేశ్వర రావు,సాంబశివ రావు, అరుణకుమారి మహిళాసంక్షేమ కేంద్రం సభ్యులు వి లలిత,ఆరుట్ల మమత, డి. కృష్ణకుమారి,వంక లక్ష్మి, పాలిక్లినిక్ సిఓఓ విజయ,సీఈఓ డి.శ్రీనివాస్,సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు రామకృష్ణ, శేరిలింగంపల్లి కార్యదర్శి చందు యాదవ్,ఎన్ ఆర్ ఆర్ సెంటర్ సభ్యులు డి.జవహర్ బాబు వృద్ధాశ్రమ వాసులు,విద్యార్థినిలు,తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## వాల్మీకి నగర్‌లో నీటి సమస్య పరిష్కారానికి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవ



**బాలానగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా మంచినీరు, తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పండాల సతీష్ గౌడ్ శుక్రవారం వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయనకు వివరించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ జలమండలి మేనేజర్ హిమజతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. వాల్మీకి నగర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జలమండలి మేనేజర్ హిమజ, మధ్యలో ఉన్న జంక్షన్‌లో సాంకేతిక లోపాలను సరిచేసి కాలనీలోని అన్ని గృహాలకు సమానంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌కు, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన జలమండలి అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు అశోక్, రాము గౌడ్‌తో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## జనగణన సర్వే విజయవంతానికి క్షేత్రస్థాయిలో అధికారుల ముమ్మర చర్యలు

**100% గణన లక్ష్యంతో వివేకానంద నగర్ కాలనీలో ప్రత్యేక దృష్టి**



**కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివేకానంద నగర్ కాలనీలో కొనసాగుతున్న జనగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి కుటుంబానికి చేరుకునేలా గణన సిబ్బందితో నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా టీఐలు, బీసీల సహకారంతో గణన సిబ్బందిని ప్రత్యక్షంగా సంప్రదించి, సర్వే పురోగతిని సమీక్షిస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, సాఫ్ట్‌వేర్ లోపాలు, ఇతర ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా డీసీ ఆల్విన్ కాలనీ సర్కిల్-51 పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో ఈబి-165తో పాటు గుర్తించబడిన ఇతర ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో (ఈబిఎస్) ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్క కుటుంబం కూడా సర్వేకు దూరం కాకుండా, ప్రతి ఇంటికి చేరుకుని వివరాలను నమోదు చేయాలనే లక్ష్యంతో అధికారులు, గణన సిబ్బంది కృషి చేస్తున్నారు. జనగణనలో ప్రతి వ్యక్తి భాగస్వామ్యం అత్యంత కీలకం. 100 శాతం గణన పూర్తి చేయడమే మా లక్ష్యం. అందుకోసం క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక సమస్యల పరిష్కారం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాల ద్వారా సర్వేను సమర్థవంతంగా కొనసాగిస్తున్నాము" అని అధికారులు తెలిపారు. జనగణన ద్వారా ప్రభుత్వ ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవడానికి అవసరమైన గణాంకాలు సిద్ధమవుతాయని, అందువల్ల ప్రజలందరూ సర్వే సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మియాపూర్ లో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం మియాపూర్ లోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం ఆల్విన్ కాలనీ, శంషిగూడ డివిజన్ల పరిధిలో ఉన్న మన కాంగ్రెస్ పార్టీ నాయకులందరం ఒక్కటై భారీ సంఖ్యలో కలిసికట్టుగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పట్వారీ శశిధర్, గోపాల్, మారెళ్ళ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, బోయ కిషన్, పాండు గౌడ్, జిల్లా గణేష్, కాశీనాథ్ యాదవ్, రాందాస్ గౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, జగదీష్, వేలు, రామచందర్, యాదగిరి, సంగమేష్, గణేష్, రెహ్మాన్, మహేష్, రవీందర్, నగేష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నరసింహులు, నాగరాజు, ఖలీమ్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం జీవన వరం- కార్మిక సంక్షేమం సమాజానికి బలం



**ఉప్పల్, జూన్ 6, ప్రజా జ్యోతి :** శనివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలలు వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేసి, వారి చేతుల మీదుగా వేలాది మంది కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, “రక్తదానం అనేది మహాదానం. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడగలదు. సమాజంలో ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అండగా నిలవాలి. జన్మదినాలు, శుభకార్యాలు వంటి సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం” అని అన్నారు.అలాగే కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడుతూ, “దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పది. వారి కష్టంతోనే అభివృద్ధి సాధ్యమవుతోంది. లేబర్ కార్డులు కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు, విద్యా మరియు వైద్య ప్రయోజనాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి అర్హత కలిగిన కార్మికుడు లేబర్ కార్డు పొందాలని, వారి హక్కులను కాపాడేందుకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని” పేర్కొన్నారు. జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం అభినందనీయ మని కొనియాడారు. ఈ సందర్భం గా నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు కామారెడ్డి ఇంచార్జ్ పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు అమర మోహన్ రెడ్డి,గోనె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గొంగల్లా బాలేష్ , డివిజన్ అధ్యక్షులు,వివిధ మోర్చా అధ్యక్షులు, పతాధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మరియుజిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ‘మీ సురక్ష--కలసి ఉంటే కలదు సుఖం’ కార్యక్రమం







**కౌన్సెలింగ్‌తో 6,700 కుటుంబాలు మళ్లీ ఒక్కటయ్యాయి**

**150 మంది పునరేకీకృత దంపతులతో మల్కాజిగిరి కమిషనరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం**

**మహిళల భద్రత, కుటుంబ సామరస్యానికి తెలంగాణ పోలీసుల కృషి : డీజీపీ సీవీ ఆనంద్**

**బోయిన్ పల్లి,జూన్ 06.(ప్రజా జ్యోతి):** కుటుంబ బంధాలను కాపాడటంలో కౌన్సెలింగ్, పరస్పర అవగాహన కీలకమని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (సీడీఈడబ్ల్యూ) ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా నిర్వహించిన ‘మీ సురక్ష--కలసి ఉంటే కలదు సుఖం’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కుటుంబ విభేదాల పరిష్కారం, మహిళల భద్రత, దాంపత్య బంధాల బలోపేతం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సెలింగ్ ద్వారా మళ్లీ కలిసిన 150 మంది దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, మహిళా పోలీస్ స్టేషన్లు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, షీ షటిల్స్, సీడీఈడబ్ల్యూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు మహిళల రక్షణలో కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కౌన్సెలింగ్ ద్వారా దాదాపు 6,700 జంటలను మళ్లీ ఒక్కటి చేయగలిగామని పేర్కొన్నారు.

**మహిళల అభివృద్ధికి కుటుంబాల సహకారం అవసరం**

మహిళా భద్రత విభాగం డీజీపీ చారు సిన్హా మాట్లాడుతూ దాంపత్య జీవితంలో పరస్పర గౌరవం, విశ్వాసం, అవగాహన ఎంతో అవసరమన్నారు. మహిళల విద్య, ఉద్యోగం, వ్యక్తిగత లక్ష్యాలకు కుటుంబ సభ్యులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులిద్దరికీ సమాన బాధ్యత ఉందన్నారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో కౌన్సెలింగ్ కీలకం**

తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ అధిపతి ఎస్.ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ కుటుంబ సమస్యల పరిష్కారంలో కౌన్సెలింగ్, మధ్యవర్తిత్వం కీలకమని పేర్కొన్నారు. కుటుంబ కోర్టుల చట్టంలో కౌన్సెలింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని తెలిపారు.

**9,700 కేసులు.. 32 వేలకుపైగా కౌన్సెలింగ్ సమావేశాలు**

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 9,700కు పైగా కేసులను పరిష్కరించి, 32 వేలకుపైగా కౌన్సెలింగ్ సమావేశాలు నిర్వహించామని వెల్లడించారు. మహిళా పోలీస్ స్టేషన్లు, సీడీఈడబ్ల్యూ కేంద్రాల ద్వారా 377 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 16 వేల మందికి పైగా చేరువయ్యామని తెలిపారు. ఈ సేవలకు 90 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదైందన్నారు.

**ఉత్తమ సేవలకు సత్కారాలు**

ఈ సందర్భంగా కౌన్సెలింగ్ ద్వారా మళ్లీ కలిసిన దంపతులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన సీడీఈడబ్ల్యూ కేంద్రాలు, కౌన్సెలర్లు, సిబ్బందిని సన్మానించారు. పునరేకీకృత దంపతులు తమ అనుభవాలను పంచుకుంటూ, కుటుంబాలను కాపాడటంలో పోలీసు అధికారులు, కౌన్సెలర్ల సహకారాన్ని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, మహిళా భద్రత విభాగం డీజీపీ చారు సిన్హా, తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ అధిపతి ఎస్.ఎన్. శ్రీదేవి, మై ఛాయిస్ ఫౌండేషన్‌కు చెందిన పెర్ల్ చౌరగుడి, మల్కాజిగిరి సీపీ బి. సుమతి, మహిళా భద్రత డీసీపీ టి. ఉషారాణి, షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, మహిళా పోలీస్ స్టేషన్ల అధికారులు, కౌన్సెలర్లు, పునరేకీకృత దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దళితుల ఇనాం భూములపై ‘రాజకీయ’ కబ్జాదారుల కన్ను!

## సురక్షితం లేని నిరుపేదల భూములు..

**అండగా నిలుస్తున్న అధికార బలం.. పట్టించుకోని రెవెన్యూ అధికారులు!**

**కుత్బుల్లాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి )**



కొంపల్లి దుండిగల్ గండి మైసమ్మ మండలం దూలపల్లి డివిజన్ పరిధిలోని దళితులకు జీవనాధారంగా ఉన్న ఇనాం భూములపై కబ్జాదారుల కన్ను పడింది. రాజకీయ నాయకుల పూర్తి అండదండలతో కొంతమంది అక్రమార్కులు నిరుపేద దళితుల భూములను అక్రమంగా ఆక్రమించు కుంటున్నారు. దూలపల్లి పరిధిలోని సర్వే నంబర్ 39,150 గల ఇనాం భూమిని స్థానిక రాజకీయ బలం ఉన్న వ్యక్తులు కబ్జా చేస్తూ, అక్కడ అక్రమంగా సరిహద్దులు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తరతరాలుగా ఆ భూములపై హక్కులు కలిగి ఉండి, సాగు చేసుకుంటున్న దళితులను అధికార బలంతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిని కాపాడుకోవడానికి ప్రయత్నించిన వారిపై దాడులు చేయడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దళితుల భూములను రక్షించాల్సిన రెవెన్యూ,పోలీస్ యంత్రాంగం.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి మూగప్రేక్షకుల్లా వ్యవహరిస్తోందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కబ్జాదారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని, దళితుల భూములకు రక్షణ కల్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల సౌలభ్యం కోసం పోలీస్ స్టేషన్ పరిధుల మార్పు, పునరుద్ధరణకు ఎమ్మెల్యే శ్రీగణేష్ డీజీపీకి వినతి



**బోయిన్ పల్లి, జూన్ 06.(ప్రజా జ్యోతి):** ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర డీజీపీకి కీలక విజ్ఞప్తి చేశారు. బోయిన్ పల్లి అగ్రికల్చర్ మార్కెట్ సమీపంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతం ప్రస్తుతం ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ నగర్ ప్రాంతం ఆల్వాల్, బోయిన్ పల్లి, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల మధ్య ఉండడం వల్ల ప్రజలతో పాటు పోలీసు అధికారులకు కూడా గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం ఆ ప్రాంతాన్ని బోయిన్పల్లి లేదా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చాలని డీజీపీని కోరారు.అలాగే, దశాబ్దాలుగా తుకారాం గేట్ ప్రాంతంలో సేవలందించిన తుకారాం గేట్ పోలీస్ స్టేషన్‌ను ఇటీవల లాలాగూడకు తరలించడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలీసు సేవలు పొందడంలో జాప్యం జరుగుతోందని, ప్రజల అభ్యర్థన మేరకు తుకారాం గేట్ పోలీస్ స్టేషన్‌ను పూర్వపు పరిధితో తిరిగి తుకారాం గేట్‌లోనే పునరుద్ధరించాలని డీజీపీని విజ్ఞప్తి చేశారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్ పల్లి, జూన్ 06.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు. యువజన సేవల శాఖ (డివైఎస్ఓ) ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొన్న చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కంటోన్మెంట్ ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే మెడల్స్ అందజేసి అభినందించారు.క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని, యువత క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో గోకుల్, అర్జున అవార్డు గ్రహీత అనూప్ యామ, కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ నర్మద, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తులసి నగర్ త్రీ లో పురాతన బిల్డింగ్‌పైన బహుళ అంతస్తులు



ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?
ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం
అక్రమ సంపాదన ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు
లక్ష కొట్టు...అదనపు అంతస్తు కట్టు అంటున్న అధికారుల వైనం
జిహెచ్ఎంసి అధికారులే అండగా ఉన్నారని బహిరంగంగా చెప్పుకుంటున్న అక్రమ నిర్మాణదారుడు

**కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని తులసి నగర్ త్రీ లో ఇదే పరిస్థితి నెలకొంది. తులసి నగర్ త్రీ లోని ఓ అక్రమ నిర్మాణదారుడు పురాతన బిల్డింగ్ పైన ఏకంగా మూడు అంతస్తులు పెంట్ హౌస్ నిర్మాణాన్ని చేపడుతున్నాడు. అక్రమ నిర్మాణదారున్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఏకంగా అధికారులే అమ్యామ్యాలు తీసుకొని అండగా నిలుస్తున్నారని బహిరంగంగా చెప్పుకుంటున్నాడు. పురాతన భవనంపై ఎన్ని అంతస్తులు నిర్మిస్తే జరగరానిది ఏదైనా జరుగుతే బాధ్యులు ఎవరు అని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.? అక్రమ నిర్మాణదారుడు అధికారులే అండగా నిలుస్తున్నారని చెప్పడం... అధికారులు ఏ తరహాలో అవినీతికి పాల్పడుతున్నారో అర్థమవుతుందని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు..?**

అక్రమ నిర్మాణాన్ని అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే సూత్రధారులుగా వ్యవహరిస్తూ నడిపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదనపు అంతస్తుకు ఇంత అని వసూలు చేస్తూ అక్రమాలను సక్రమంగా మారుస్తున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుతున్నా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

**టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదు**

ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఈ అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు సెక్షన్ అధికారులు నెలనెలా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ, అడ్డగుట్ట, శాతవాహన నగర్ లో అనుమతులకు మించి ఇస్తారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయి ఎలాంటి భయం లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. గల్లీలో సైతం అనుమతులు లేని కట్టడాలు వెలుస్తున్న తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన వారే లంచాలకు అలవాటు పడి కనీసం అటువైపు చూడకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భవన, కమర్షియల్ నిర్మాణదారులు అడ్డు అదుపు లేకుండా తమ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. ఈ అక్రమలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం మొద్దు నిద్ర నటిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తూతూ మంత్రంగా నోటీసులు**

ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అక్రమ నిర్మాణ దారుల వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటూ తూతూ మంత్రంగా వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని, ఆ తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పెంచి పోషించడం సర్వసాధారణంగా మారిందని, అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగిస్తూ కోట్లు గడిస్తున్నారు అని స్థానికులు ఆరాపించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా, అధికారులు మాత్రం రాజకీయ నాయకులు కనుసన్నల్లో పనిచేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ఫిర్యాదు చేసిన అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

**ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం**

అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసి విసిగిపోయిన స్థానిక ప్రజలు ప్రజా పాలనలోనూ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తమ గోడు వినేవారు లేరా అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ప్రజా పాలన పేరుతో ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని భావించినా... క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదని ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు వస్తాను పలుకుతున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ప్రజాక్షేత్రంలో పర్యటించాలి కానీ, రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన పిదప సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నోటి అనారోగ్యం చర్మ సమస్యలకు కారణం

**-ప్రముఖ ఆరోగ్య నిపుణురాలు డా.సోనియా దత్తా**



**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** నోటి ఆరోగ్యం, చర్మ సమస్యల మధ్య సన్నిహిత సంబంధం ఉందని ప్రముఖ ఆరోగ్య నిపుణురాలు డా.సోనియా దత్తా తెలిపారు. నోటి పరిశుభ్రత లోపించడం వల్ల బ్యాక్టీరియా పెరిగి శరీరంలో వాపు(ఇన్‌ఫ్లమేషన్) ఏర్పడుతుందని, ఇది మొటిమలు, కాంతిహీనత వంటి చర్మ సమస్యలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. చర్మ సమస్యలను కేవలం పైపూత మందులతో నియంత్రించడంపై కాకుండా, నోటి ఆరోగ్యాన్ని మెరుగు పరచడంపైనా దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. క్రమం తప్పకుండా దంతాలను శుభ్ర పరచుకోవడం, చిగుళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా శరీర సమతుల్యత మెరుగుపడి చర్మ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుందని చెప్పారు. ఆయుర్వేద వనమూలికలు కలిగిన డాబర్ రెడ్ టూత్ పేస్ట్ వాడడం వల్ల దంత సంరక్షణ మెరుగు పడుతుందని శాస్త్రీయ ఆధారాల్లో తేలిందని తెలిపారు.

## ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా ఆహారం పంపిణీ

**-మలబార్ గ్రూప్ ఆధ్వర్యంలో 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం**




**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్‌కు చెందిన 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం, ప్రతిరోజు భోజన పంపిణీ ద్వారా వీధి నిరాశ్రయులు, బలహీన వర్గాల జీవితాల్లో వచ్చిన మార్పులను వెల్లడించింది. థనల్ సంస్థ సహకారంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ఆహారంతో పాటు వైద్య సహాయం, ఆశ్రయం, పునరావాసం, కుటుంబాలతో పునః కలయిక వంటి అవకాశాలు కల్పించినట్లు నివేదిక పేర్కొంది. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ.అహమ్మద్ మాట్లాడుతూ నిరంతరంగా అందించే ఒక భోజనం విశ్వాసాన్ని పెంపొందించి, పునరావాసం, ఆరోగ్య సేవలు, గౌరవప్రదమైన జీవితం పునరుద్ధరణకు మార్గం చూపుతుందని అన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం భారత్‌లోని 20 రాష్ట్రాలతో పాటు 9 దేశాల్లో అమలవుతూ, 1.43 లక్షల మందికి పైగా లబ్ధిదారులను చేరుకుందని తెలిపారు. ఆకలి నిర్మూలన, ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత వంటి రంగాల్లో మలబార్ గ్రూప్ తన సామాజిక బాధ్యత కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.

## ఉప్పల్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీ వాసులకు గుదిబండ గా మారిన డ్రైనేజ్ సమస్య

**ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతి సమస్య పరిష్కారానికి హామీ**





**ఉప్పల్, జూన్ 6,ప్రజా జ్యోతి:** ఉప్పల్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ, ఎస్.ఎన్. కాలనీ, శేషసాయి నగర్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న తీవ్రమైన డ్రైనేజ్ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ సందర్భం గా ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటాల రాజేందర్ ను కలిసి సమస్యను వివరించారు. కాలనీల ప్రధాన సమస్య అయిన డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే నాలా విస్తరణ పేరుతో కాలనీ వాసులకు నోటీసులు జారీ చేసి భయాందోళనలకు గురిచేస్తున్న అంశంపై కూడా ఎంపీ స్పందించారు. మధ్యతరగతి కుటుంబాలు బ్యాంకు రుణాలు తీసుకుని నిర్మించుకున్న ఇళ్లను ప్రభుత్వం ఏకపక్షంగా కూల్చివేసే పరిస్థితి రానీయబోమని, ప్రజల హక్కులను కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్, యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జయరాం, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ అభిరామ్, కాలనీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సత్తిరెడ్డి, రంగారెడ్డి, నగేష్, ఓబుల్ రెడ్డి, సమ్మయ్య, నారాయణ రెడ్డి, వెంకటేష్, సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సదానంద్, భూపతి, అంజయ్య, తిమ్మారెడ్డి, సత్యం తదితరులు కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హష్మత్‌పేట్ భూమిపై వివాదం.. సమగ్ర విచారణకు విజ్ఞప్తి

కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి అనుమతులు పొందారని ఆరోపణ
పోలీసు రక్షణ కల్పించాలని మహ్మద్ మొయిజుద్దీన్ ఖాన్ వినతి



**బోయిన్ పల్లి,జూన్6.(ప్రజా జ్యోతి):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండల పరిధిలోని హష్మత్‌పేట్ గ్రామం సర్వే నంబర్ 57కు సంబంధించిన వివాదాస్పద భూమిపై కోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ విచారణలు కొనసాగుతున్నప్పటికీ కొందరు కీలక వాస్తవాలను దాచిపెట్టి అనుమతులు పొందారని ఆరోపిస్తూ మహ్మద్ మొయిజుద్దీన్ ఖాన్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.వివిధ సివిల్, రెవెన్యూ, హైకోర్టు, సుప్రీంకోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, సీసీఎల్ఏ అప్పీళ్లలో పి3/622/2003 కేసు విచారణ కొనసాగుతోందని, ఈ నేపథ్యంలో కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వులను, పెండింగ్ వివాదాలను దాచిపెట్టి అనుమతులు పొందారని ఆయన ఆరోపించారు.హస్మత్ పేట్--టోకట్టా గ్రామాల సరిహద్దు వివాదంపై ఇప్పటికే పలుమార్లు యథాతథ స్థితి (స్టేటస్ కో) ఉత్తర్వులు జారీ అయ్యాయని, తిరుమలగిరి మండల కార్యాలయం గతంలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్లకు విరుద్ధంగా మూడో వ్యక్తులు హక్కులు చేస్తున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా, వి. అశోక్ తదితరులు పెండింగ్‌లో ఉన్న కేసులు, సీసీఎల్ఏ విచారణలు, గత హైకోర్టు ఉత్తర్వులను వెల్లడించకుండా అనుమతులు పొందారని, భూమిపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలకు యత్నిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత రికార్డులపై సమగ్ర విచారణ చేపట్టి, కోర్టు వివాదాలు తేలే వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా పోలీసు రక్షణ కల్పించాలని మహ్మద్ మొయిజుద్దీన్ ఖాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ, డీజీపీ, కలెక్టర్లు, తహసీల్దార్లకు విజ్ఞప్తి చేశారు.

## చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచండి

**ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి**



**కేశంపేట జూన్ 6 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండల పరిధిలోని గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభలు ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించినట్లు తెలిపారు ఈ గ్రామసభల్లో ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్ 2026 వశీకరణ సన్నత మంచినీటి నిర్వహణ జల సంరక్షణ హరితహారం ప్లాంటేషన్ రైతుల రిజిస్ట్రేషన్ మరియు ఎస్ ఐ ఆర్ గురించి అజెండగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి చెత్తను తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లు ఇవ్వాల్సిందిగా తెలిపారు అదే విధంగా శానిటరీ వ్యర్థాలు నాలుగు బట్టల్లో వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు ఇవ్వాలని అన్నారు ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ చేసుకుని వారి లిస్ట్ తెచ్చి వెంటనే మ్యాపింగ్ చేసుకునే విధంగా సూచించారు వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు రైతు రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసుకోవాలని వాటి ద్వారా యూరియా కొనుగోలు గాని రైతులు ధాన్యాన్ని విక్రయించడానికి గాని మందు బస్తాలు కొనుగోలు గాని మొదలైనటువంటి దాంట్లో గురించి ప్రతి రైతు వారి ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ రైతు వేదికలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో వీ=ూ రాజేందర్ రెడ్డి వీజూ చంద్రశేఖర్ వీూా దయానంద్ ూజూవీ కవిత ూజూ= నర్సింగరావు తో పాటు కేశంపేట గ్రామసభలో సిఐ నరహరి పాల్గొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయన అవగాహన కల్పించారు అదేవిధంగా ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ కుటుంబ సభ్యులు



**కొత్తూర్ జూన్ 06 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ శనివారం విజయవాడ కనకదుర్గమ్మ తల్లి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మవారి కృపా కటాక్షాలతో సర్పంచిగా గెలుపొందానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నామన్నారు. పెంజర్ల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ అమ్మవారిని కోరుకున్నానని ఆయన వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్**



**శామీర్ పేట్, జూన్ 06,(ప్రజాజ్యోతి)** నేడు ఉప్పల్ భగాయత్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ రూ.99 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న మల్కాజిగిరి నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి, ఇతర అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని ఆయన వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కొరకు జిహెచ్ఎంసి పరిధిని మూడు భాగాలుగా విభజించారని అన్నారు. గ్రేటర్ హైద్రాబాద్, సైబరాబాద్, మల్కాజ్ గిరి గా మూడు కార్పోరేషన్లను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుటకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారని చెప్పారు.

**చిత్తశుద్ధితో నెరవేరుస్తున్న హామీలు**

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని దోసకాయల వెంకటేష్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కు అత్యాధునిక భవనం అందుబాటులోకి వస్తే.. ప్రజలకు మరింత మెరుగైన పరిపాలనా సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు ఉప్పల్ లో నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి మున్సిపల్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చి సిఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం, కౌన్సిలర్ పాపిరెడ్డి, నాయకులు బస్వారెడ్డి, వీరేషం గుప్త, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, జెర్రిపోతుల నర్సింలు, వేణుగోపాల్ రావు, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాన్‌సూన్ రెగట్టాలో తెలంగాణకు 15 పతకాలు



**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** హుస్సేన్‌సాగర్‌లో జరిగిన 17వ మాన్‌సూన్ రెగట్టా నేషనల్ ర్యాంకింగ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో ఆతిథ్య తెలంగాణ జట్టు అద్భుత ప్రదర్శనతో 4 స్వర్ణాలు సహా మొత్తం 15 పతకాలు సాధించింది. అండర్-16 గర్ల్స్ విభాగంలో రమీజా భాను స్వర్ణ పతకం గెలుచుకోగా, అండర్-16 బాయ్స్ విభాగంలో రవికుమార్ బెన్నెవోలు గోల్డ్ మెడల్‌తో పాటు ప్రతిష్ఠాత్మక మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీ, ఎస్.హెచ్.బాబు మెమోరియల్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాడు. అండర్-18 ఇంటర్నేషనల్ 420 మిక్స్‌డ్ క్లాస్‌లో భద్రీనాథ్ నిరుడు-రిశ్విక జోడీ స్వర్ణం సాధించింది. సముద్ర తీరం లేని తెలంగాణ రాష్ట్రం సెయిలింగ్‌లో 15 పతకాలు సాధించడం విశేషమని యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ కోచ్ సుహైమ్ షేక్ పేర్కొన్నారు. ఆదివారం జరిగే ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.

## ఎం ఎం సి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేయనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఉప్పల్ భగాయత్‌లో భారీగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు నాయకులు**



**ఉప్పల్, జూన్ 6, ప్రజా జ్యోతి :** ఉప్పల్ బగాయత్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ కార్యాలయ నిర్మాణ స్థలంలో భూమి పూజ చేయడానికి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎంసీ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ పోలీస్,ట్రాఫిక్ అధికారులు డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ ఉప్పల్ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం రానున్నారు ఉప్పల్ భగాయత్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ చేయనున్నారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు జరిగే కార్యక్రమానికి భగాయత్‌లో భారీగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎంఎంసీ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి భగాయత్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ స్థలం, సభా వేదిక, ట్రాఫిక్, వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఇదే కాకుండా సభకు వచ్చే వారి కోసం కూడా కావాల్సిన సౌకర్యాలను సైతం ఏర్పాటు చేశారు.

## పీఎస్ కాలనీలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూన్ 6, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పీఎస్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు అధికారులు కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఉప్పల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేగా ఆయన స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, పార్కు అభివృద్ధి పనులు, సీసీ కెమెరాల ఏర్పాటు కరెంట్ పోల్స్‌కు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం సీసీ రోడ్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పార్కు ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, కాలనీలో భద్రతను పెంపొందించేందుకు కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీధి దీపాల కోసం అవసరమైన పోల్స్ ఏర్పాటుపై కూడా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, పీఎస్ కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామం లో భరతనాట్య ప్రదర్శన కూచిపూడి నృత్యం



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భగంగా శనివారం కర్ణాటక గాత్ర కచేరి భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. లక్ష్మి సౌందర్య తన గాత్ర కచేరి లో అన్నమయ్య, తాగరాజా సంకీర్తనలు, కృతులు,భజన్స్ ఆలపించి మంత్ర ముగ్దులను చేసారు. మీనాక్షి శిష్య బృందం సద్గురు సమీరం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహేశ్వరి మహాకాళి, అయిగిరినందిని,శ్రీనివాస కళ్యాణం, అఖిలాండేశ్వరి,అన్నమాచార్య కీర్తనలు, అమ్మ ఆనందదాయని,పరులన్నమాట, ముద్దుగారే యశోద మొదలైన అంశాలకి కళాకారులూ హారిక, జాహ్నవి, మనస్విని,ధరణి,జోషి,కళ్యాణి, లక్ష్మి, సంజన,హేమిత,కల్పనా,రమాదేవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఉప్పల్ మినీ శిల్పారామములో అలరించిన కూచిపూడి నృత్యం





**ఉప్పల్, జూన్ 6, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చేతన రవి రాజ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా కృతి,శ్రీ విఘ్న రాజాం భజే, రారా వేణు గోపాల, స్వాగతం కృష్ణ, ముద్దుగారే యశోద, కృష్ణ శబ్దం, నర్తన గణపతిఎం శ్రీ కృష్ణ లీల, నమ రామాయణం, సీత స్వయంవరం అంశాలను కళాకారులూ కిరణ్మయి, కీర్తి నాయుడు, సౌమ్య, ధరణి, యమునా, శ్రీ హర్షిత, చర్విత, అన్వి, భువనైక , తనూజ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ టీవీ యాక్టర్, నర్తకీమణి సుజాత (చంద్రవ్వ)ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు. .

## మహిళ ఇన్స్ట్రాక్టర్ లు ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ.**

**మండల విద్యాధికారి వెంకట్రాంరెడ్డి.**

**కొత్తూర్ జూన్ 06 (ప్రజా జ్యోతి)** ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన నర్సరీ విద్యార్థుల బోధనకు మహిళ ఇన్స్ట్రక్టర్లు ఆయాలు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని కొత్తూరు ప్రాథమిక పాఠశాల, పెంజర్ల ప్రాథమిక పాఠశాల, తిమ్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల లలో ఒక్కో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. దరఖాస్తుదారులు 18 నుండి 44 సంవత్సరాల వయస్సు కలిగి తప్పనిసరిగా స్థానికులై ఉండాలి. ఇన్స్ట్రక్టర్కు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత,ఆయాలు ఏడో తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 10వ తేదీ లోపు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గాని మండల విద్యాధికారి కార్యాలయంలో గాని అందజేయగలరు. త్రిసభ్య కమిటీ ఎంఈఓ,ఎమ్మార్వో, ఎంపీడీవోల ఆధ్వర్యంలో ఎంపిక చేస్తామని చెప్పారు.

## ఎమ్మెల్యే శంకరన్న తోనే కొత్తూరు మున్సిపాలిటీ రోడ్లకు మహర్దశ

**కాంగ్రెస్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్**



**కొత్తూర్ జూన్ 06 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి ఎమ్మెల్యే శంకరన్నతోనే సాధ్యమని షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని కొత్తూరు, కొత్తూరు తాండ,తిమ్మాపూర్, స్టేషన్ తిమ్మాపూర్,కుమ్మరిగూడ, ఫాతిమాపుర్ మరియు అక్కివేణి గూడ ఏ వార్డులో చూసిన బిటి రోడ్ ల తో పాటు నీళ్లు,సిసి రోడ్లు,డ్రైనేజీలు అద్భుతంగా అయ్యాయని ఆయన అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ ఒక ఆదర్శ మున్సిపాలిటీ శంకరన్నతోనే సాధ్యమని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో అర్ధరాత్రి ఆపరేషన్ కవచ్

**హోటళ్లు, లాడ్జీల్లో సీపీ సజ్జనార్ ఆకస్మిక తనిఖీలు**

**సీసీ కెమెరాల పనితీరును, భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ**

**హోటళ్లకు వచ్చే ప్రతి ఒక్క గెస్ట్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి - సీపీ**





**హైదరాబాద్ జూన్ 06 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాద్ నగరంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా నగర ప్రజల రక్షణే ధ్యేయంగా అర్ధరాత్రి హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. భద్రతను పటిష్ఠం చేయడంతో పాటు, అసాంఘిక శక్తుల కదలికలను ముందస్తుగా నిరోధించే లక్ష్యంతో గత రాత్రి సిటీ పోలీసులు 'ఆపరేషన్ కవచ్' తనిఖీలను నిర్వహించారు. శాంతి భద్రతల పరిరరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ సోదాలలో సుమారు 5,000 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని, మొత్తం 562 హోటళ్లు, లాడ్జీలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. హోటల్ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, బస చేయడానికి వచ్చిన విజిటర్ల గుర్తింపు కార్డులను తనిఖీ చేస్తున్నారా? లేదా అనే అంశాలను నిశితంగా పరిశీలించారు. రాత్రి 11 గంటల నుంచి ఒంటిగంట వరకు ఈ సోదాలు కొనసాగాయి.

ఈ ఆపరేషన్‌లో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనార్ వీసీ సజ్జనార్‌స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని, అమీర్‌పేటలోని పలు లాడ్జీలను ఆయన స్వయంగా సందర్శించారు. గదుల కేటాయింపు ప్రక్రియ, విజిటర్ల వివరాల నమోదు విధానాన్ని పరిశీలించారు. లాడ్జీలలో బస చేసిన పలువురు విజిటర్లతో నేరుగా మాట్లాడి, వారు ఏ ప్రాంతం నుండి వచ్చారు, నగర సందర్శనకు గల కారణాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ముమ్మర తనిఖీలలో భాగంగా కమిషనరేట్ పరిధిలోని 7 జోన్లలో మొత్తం 562 హోటళ్లు, లాడ్జీల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. జోన్ల వారీగా తనిఖీలు జరిగిన లాడ్జీలు, హోటళ్ల వివరాలు చూస్తే అత్యధికంగా ఖైరతాబాద్‌లో 119, శంషాబాద్‌లో 92, జూబ్లీహిల్స్, గోల్కొండలలో 86 చొప్పున, సికింద్రాబాద్‌లో 82, రాజేంద్రనగర్‌లో 53, చార్మినార్ జోన్‌లో 44 చోట్ల ఈ ఆపరేషన్ కొనసాగింది. ఈ సోదాలలో లా అండ్ ఆర్డర్ పోలీసులు సమన్వయంతో వ్యవహరించి, హోటళ్ల రికార్డులను, గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ తనిఖీల నేపథ్యంలో హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని నగర సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశమని తెలుపుతూ, లాడ్జీకి వచ్చే ప్రతి ఒక్కరి నుండి గుర్తింపు కార్డుల ఒరిజనల్ ప్రతిని పరిశీలించి, దాని స్పష్టమైన నకలును సేకరించాలని ఆదేశించారు. రిజిస్టర్లలో విజిటర్ల పూర్తి సమాచారం, ఫోన్ నంబర్లు, చెక్ ఇన్ , చెక్ అవుట్ సమయాలను కచ్చితంగా నమోదు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అసంపూర్ణ లేదా తప్పుడు సమాచారంతో గదులను కేటాయించరాదన్నారు.

**మైనర్లకు గదులు ఇవ్వద్దు**

మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ గదులు ఇవ్వొద్దని, గుర్తింపు కార్డుల్లో ఉన్న వయసును ధ్రువీకరించుకోవాలన్నారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా త్వరలోనే నూతన డిజిటల్ విజిటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టే దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా నిఘాను బలోపేతం చేయడానికి హోటల్ పరిసరాలలో, ముఖ్యంగా ఎంట్రీ, ఎగ్జిట్, రిసెప్షన్ ఏరియాలు స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్క కెమెరా నిరంతరాయంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే సూచనలు కనిపించినా వెంటనే డయల్ 100కి గానీ, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిబంధనలను బేఖాతరు చేసే నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# అల్వాల్ లో చోరీ కేసు ఛేదన ముగ్గురు నిందితుల అరెస్ట్

**అల్వాల్ జూన్ 6 : ప్రజా జ్యోతి** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి ప్రాంతంలో జరిగిన ఇంటి చోరీ కేసును అల్వాల్ పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన ఆస్తిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు గంజాయి, ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తుర్కపల్లి ప్రాంతంలో ఉన్న శ్రీ పెరక రమేష్ కుమార్ నివాసంలో 2026 మే 29 నుండి జూన్ 1 మధ్య రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం సుమారు 31 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డెల్ ల్యాప్‌టాప్, ఆపిల్ వాచ్, నగదు తదితర వస్తువులను అపహరించి పరారయ్యారు.

ఈ ఘటనపై బాధితుడు శ్రీ పెరక రమేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నం. 536/2026గా భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 331(4), 305(ఋ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో జూన్ 6న ఉదయం సుమారు 11 గంటలకు రెడ్డి ఎన్‌క్లేవ్, అల్వాల్ సమీపంలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు యువకులను కేటీఎం మోటార్‌సైకిల్‌పై అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు చోరీ కేసులో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించారు.

అరెస్టయిన నిందితులు:

1. మొహమ్మద్ సలీం (19) -- బైక్ మెకానిక్, గబ్బిలాలపేట్, జవహర్‌నగర్ నివాసి.
2. భాను ప్రకాష్ (19) -- జెప్టో డెలివరీ బాయ్, గబ్బిలాలపేట్, జవహర్‌నగర్ నివాసి, స్వగ్రామం పసరమర్ల, జంగాం జిల్లా.
3. మిడ్డేపాక భరత్ కుమార్ (19) -- జెప్టో డెలివరీ బాయ్, పసరమర్ల గ్రామం, మహారాజుల కాలనీ, జంగాం జిల్లా నివాసి.






నిందితుల వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:

- లి రెండు బంగ్న బంగారు ఉంగరాలు
- లి ఒక వెండి నాణెం
- లి ఒక జత వెండి పట్టీలు
- లి ఒక డెల్ ల్యాప్‌టాప్
- లి ఒక ఆపిల్ వాచ్
- లి 2.58 కిలోగ్రాముల గంజాయి
- లి ఒక కేటీఎం మోటార్‌సైకిల్
- లి ఒక బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్

నిందితులను జూన్ 6న మధ్యాహ్నం 2 గంటలకు అధికారికంగా అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థాన రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించిన మరిన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ కేసు ఛేదన మల్కాజిగిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ శ్రీధర్, ఐపీఎస్ పర్యవేక్షణలో, బేగంపేట్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ గోపాలకృష్ణ మూర్తి మరియు ఆల్వాల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీ ప్రశాంత్ మార్గదర్శకత్వంలో జరిగింది.

కేసు దర్యాప్తు మరియు నిందితుల అరెస్టులో అల్వాల్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీరబాబు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నరసింహారావు మరియు వారి బృందం, హెడ్ కానిస్టేబుళ్లు జీవన్ కుమార్, సతీష్, పోలీస్ కానిస్టేబుళ్లు రామకాంత్, ఆంజనేయులు విశేష కృషి చేశారు. వారి సమన్వయంతోనే కేసు త్వరితగతిన ఛేదించబడటంతో పాటు చోరీ సొత్తు స్వాధీనం చేయడం సాధ్యమైందని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఆఫీస్ పెట్ డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు

**డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్**




**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశంలో, డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కమిటీలో నూతన బాధ్యతలు ప్రకటించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మారెళ్ల వెంకటేశ్వర్లు కి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులుగా యేషమ్ రాజు యాదవ్ కి, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శిగా చుక్క శ్రీను కు హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా అశ్వినీ కి,డివిజన్ మహిళా మోర్చా కార్యదర్శిగా హేమలత కి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,బీజేపీ నాయకులు రమణయ్య,సత్యనారాయణ రాజు,డివిజన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతానికి కాంగ్రెస్ శ్రేణుల సన్నాహాలు

**194 డివిజన్‌లో ప్రత్యేక క్యాడర్ సమావేశం**

**భారీగా కార్యకర్తల సమీకరణకు కార్యాచరణ**

**అల్వాల్ జూన్ 6 ప్రజా జ్యోతి** అల్వాల్ మల్కాజిగిరి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో సన్నాహాలు చేపడుతున్నాయి. రేపు జరగనున్న ముఖ్యమంత్రి సమావేశం నేపథ్యంలో, 194 డివిజన్ భూదేవి నగర్ అధ్యక్షుడు మల్లెల శివ ఆధ్వర్యంలో, సీనియర్ నాయకుడు హనుమంతన్న ఆదేశాల మేరకు, మల్కాజిగిరి ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు ప్రత్యేక క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 194 డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలు, కార్యకర్తల సమీకరణ, ప్రజల భాగస్వామ్యం, రవాణా ఏర్పాట్లు, సభా నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మాట్లాడిన నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి పర్యటన ఒక కీలక అవకాశమని పేర్కొన్నారు.



పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 194, 193, 195 డివిజన్‌ల నుంచి వెయ్యికి పైగా మంది కార్యకర్తలు ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజరుకానున్నట్లు నాయకులు వెల్లడించారు. సభను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి, పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రేపటి కార్యక్రమంలో 194 డివిజన్ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొననున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నాయకుల సమన్వయంతో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని, కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో బాలకృష్ణారెడ్డి, నిమ్మ అశోక్, జి. కృష్ణ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముఖ్యమంత్రి సభ విజయవంతానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. మల్లెలో శివ-194 డివిజన్ అధ్యక్షుడు,నిమ్మ అశోక్ రెడ్డి-పిసిసి ప్రధాన కార్యదర్శి , బబిత,జి. కృష్ణ గౌడ్,ఎం. బాలకృష్ణ రెడ్డి,కె. వెంకటరావు, సంజు గౌడ్-193 డివిజన్ అధ్యక్షుడు, సుదీష్-195డివిజన్ అధ్యక్షుడు, ఎం.వి లక్ష్మి- 194 డివిజన్ అధ్యక్షుడు, టి. వెంకటరావు భాస్కర్, పి. రోజన్, సునీల్, అజయ్, డి. రాజేందర్, సత్యం, జ్యోతి, ఎస్. మల్లేష్, లక్ష్మణ్ రావు, ఎస్ మల్లేష్ తధితరులు పాల్గొనారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్



**ఉప్పల్, జూన్ 6, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చే లక్ష్యంతో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్ ను నియమించారు. ఈ సందర్భంగా సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ముష్యం శ్రీనివాస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, డివిజన్ లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు.తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ముష్యం శ్రీనివాస్ పార్టీ ఆశయాలు నాయకత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రజలకు సేవ చేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముష్యం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జేఈఈ మెయిన్స్ లో మెరిసిన గిరిజన విద్యార్థి

**ఆల్ ఇండియా 8వ ర్యాంకు సాధించిన కేతావత్ చరణ్ నాయక్**

**అభినందించిన మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,సర్పంచ్ కొర్ర శిరీష కృష్ణ నాయక్..**



**తలకొండపల్లి,జూన్ 06 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని హర్యానాయక్ తాండ గ్రామపంచాయతీ నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి కేతావత్ చరన్ నాయక్ ఇటీవల ప్రకటించిన జేఈఈ (ఐటిఐ) మెయిన్స్ లో ఆల్ ఇండియా 8వ ర్యాంకు సాధించి సత్తాచాటారు.ఈ సందర్భంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,హర్య నాయక్ తండ సర్పంచ్ కొర్ర శిరీష కృష్ణ నాయక్,జేఈఈ లో 8వ ర్యాంకు సాధించిన కేతావత్ చరణ్,ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించి చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి కష్టాలను ఎదుర్కొంటూ..ఎన్ని అడ్డంకులు వచ్చినా చదువును ఆపకుండా జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం గొప్ప విషయం అన్నారు.ఇంకా రాబోవు కాలంలో గొప్ప చదువులు చదివి,పుట్టిన ఊరుకు,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోచారం రాజిరెడ్డి,దేవా నాయక్,గణేష్,శేఖర్,తదితరులు ఉన్నారు.

# గవర్నర్ ను కలిసిన ఫైనాన్స్ కమిషన్ సభ్యులు అసిఫ్ అలి



**తలకొండపల్లి,జూన్ 06 (ప్రజాజ్యోతి)** తెలంగాణా రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లను శనివారం నూతనంగా నియమితులైన తెలంగాణా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కమిటీ సభ్యులు ఎండి ఆసిఫ్ అలి,సుధీర్ రెడ్డి,రంగరాజ్ లు ఫైనాన్స్ కార్యదర్శి కాత్యాయని దేవి( ఐఏఎస్)ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో గవర్నర్ ను సత్కరించడం జరిగింది.

# ఎంఈఎస్ కాలనీలో మురుగునీటి పైప్‌లైన్ పనులపై మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**మంజూరైన సీవరేజ్ లైన్ పనుల పురోగతిపై కాలనీ వాసులకు వివరాలు**



**అల్వాల్ జూన్ 6 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ స్థానిక ప్రజల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎంఈఎస్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు ప్రేమ్, యాదగిరి, సాజిద్, ఆదిత్య పాల్గొని కాలనీ నివాసితులతో సమావేశమై కాలనీలో మంజూరైన కొత్త మురుగునీటి (సీవరేజ్) పైప్‌లైన్ పనులపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మాట్లాడిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఎస్ కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న మురుగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కొత్త సీవరేజ్ లైన్ పనులను ఇప్పటికే మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనుల అమలుకు అవసరమైన పైపులను సంబంధిత అధికారులు ఇప్పటికే పనుల ప్రదేశానికి తరలించి నిల్వ చేశారని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమై నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. కాలనీ అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టు అమలులోకి రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తమ ఆకాంక్షలను వెల్లడించారు. ఈ సందర్భంగా కాలనీ నివాసితులు తమ ప్రాంతానికి సంబంధించిన మరికొన్ని అభివృద్ధి అవసరాలను కూడా మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు మధుకర్ మానే, కొండల్ రెడ్డి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజస్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం, అభివృద్ధి పనుల పురోగతిని వివరించడం పట్ల కాలనీ వాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన సీవరేజ్ పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తయి కాలనీ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం అందించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రూ.14 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన మాజీ కార్పొరేటర్ జితేందర్ నాథ్





**అల్వాల్ జూన్:6 ప్రజా జ్యోతి** మాచబొల్లారం పరిధిలోని లాల్‌రెడ్డి కాలనీ మరియు సాయి బృందావన్ కాలనీలలో రూ.14 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఒక్కో కాలనీలో రూ.7 లక్షల చొప్పున మొత్తం రూ.14 లక్షలతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, 190 ఛ 191 డివిజన్ల ఇన్‌చార్జి రాజ్ జెతేందర్ నాథ్ మాట్లాడుతూ, కాలనీల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు జోగి రాజు, రాజిరెడ్డి, బాల్‌రాజ్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, శ్రీనాథ్, సిద్ధార్థ్, గోపీ, సిద్ధిరామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జీవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సర్వేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సంపత్ యాదవ్, కొండల్ రెడ్డి, వెంకటేష్, దేవా, సురేందర్, సందీప్, రాజు, భీమ్, శకుంతలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బొల్లారం రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో "ది నెస్ట్ స్కూల్" ఘన ప్రారంభం






**ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం**

**అల్వాల్ , జూన్ 6 (ప్రజా జ్యోతి) :** అల్వాల్ మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బొల్లారం రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "ది నెస్ట్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన ఈ విద్యాసంస్థ ప్రారంభ వేడుకకు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఇరువురు ప్రజాప్రతినిధులు కలిసి రిబ్బన్ కట్ చేసి, స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం విద్యాసంస్థలోని తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఆట స్థలాలు మరియు ఇతర ఆధునిక వసతులను పరిశీలించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలంగా ఏర్పాటుచేసిన సదుపాయాలను చూసి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించే బోధన అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని అంకితభావంతో చదువుకుని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన "ది నెస్ట్ స్కూల్" విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడమే కాకుండా, వారి ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాసంస్థలు పనిచేయాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజలకు ఉత్తమ విద్యా అవకాశాలు అందుబాటులోకి రావడం సంతోషకర విషయమని పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల మేథో, మానసిక, శారీరక వికాసానికి అనుగుణంగా ప్రత్యేక విద్యా విధానాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యా బోధన, ఆధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అమలా రెడ్డి, సీఈవో పెద్ది శశాంక్, చైర్మన్ సూర్య ప్రకాష్, ప్రిన్సిపల్ సరితా రెడ్డి, ముత్యం రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, భాస్కర్ రెడ్డి, శోభన్ బాబు, పుట్నాల కృష్ణ, జావేద్, మహేష్, దేవేందర్, గణేష్, శంకర్ రెడ్డి, నర్సింగ్ రావు, నార్ల సురేష్, కార్తీక్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యా రంగంలో నాణ్యతకు కొత్త నిర్వచనం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రారంభమైన "ది నెస్ట్ స్కూల్" భవిష్యత్తులో ఈ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యా వేదికగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## రావల్ కోల్ లో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, మే 6 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేశానికి యువత వెన్నుముకని రాజకీయ రంగంతోపాటు ఇతర రంగాలల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.గతంలో కంటే రావల్ కోల్ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని,రావల్ కోల్ గ్రామ నడిబొడ్డున భారీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విగ్రహ దాతలు మామిండ్ల బాలేష్ యాదవ్,ఎర్రవల్లి హారత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజబోయిన మహేందర్,ఉప్పల వెంకటేష్ గుప్తా లను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్,అకిటి నవీన్ రెడ్డి,సుదర్శన్,ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్ లావుడ్య శ్రీదేవి,కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి,చిన్నోళ్ల భాస్కర్,బందేల కుమార్,సద్ది నిషిత రెడ్డి, శారదా రాజు నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్,బీఆర్ఎస్ నాయకులు రాజమల్లారెడ్డి,మామిండ్ల వెంకటేష్,కుమార్ ముదిరాజ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల

**బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్**

**ఖమ్మం :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారుసింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు.ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ స్కామ్‌ను బయటపెట్టకుండా ఉండేందుకే తమ పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన

**ముకరంపుర :** మే నెలకు సంబంధించిన పెన్షన్ ఇంత వరకు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ విద్యుత్ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థ పెన్షనర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరోనా సమయంలోనూ సకాలంలో పెన్షన్ చెల్లించినా, ప్రస్తుతం మాత్రం జూన్ 6 వ తేదీ వరకు కూడా పెన్షన్ చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పలువురు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ పరిధిలో అన్ని క్యాడర్లకు చెందిన 2వేల మంది పెన్షనర్లు ఉన్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ చెల్లింపుల కోసం జెన్కో లో ప్రత్యేకంగా ట్రస్ట్ ఉందని, ప్రతినెలా ఇదే ట్రస్ట్ ద్వారా తమకు పెన్షన్ విడుదల అవుతుందని తెలిపారు. కొద్ది రోజుల క్రితం రైతు డిస్కం ఏర్పాటుపై ఈఆర్సీ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పలువురు విద్యుత్ విశ్రాంత ఉద్యోగులు రైతు డిస్కం ఏర్పాటుపై వ్యతిరేకంగా అభిప్రాయాలు తెలియజేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. వినియోగదారుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకునే రిటైర్డ్ ఉద్యోగులు తమ అభిప్రాయాలు తెలియజేశారే తప్ప తాము ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. ఇప్పటి కైనా వెంటనే పెన్షన్ ను ఒకటవ తేదీనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియాపై దృష్టి తగ్గించాలి..

**చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్‌చారి**

**చిగురుమామిడి, జూన్ 6:** యువత విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలని చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్ చారి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, రామంచ, గునుకులపల్లి, ముదిమాణిక్యం, ఓగులాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు శనివారం గ్రామ సర్పంచ్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత, గ్రామస్తులు గ్రామాభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. మురికి కాలువలు, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు, నీటిని పొదుపుగా వాడుకోవడం, మొక్కలు నాటడం మొదలు కార్యక్రమాలను చేపట్టాలని సిబ్బందికి గ్రామస్తులకు సూచించారు. ఈ గ్రామ సభలలో సర్పంచులు సాంబారి భారతమ్మ కొమురయ్య, ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి,బోయిని రమేష్, గడ్డం రమాదేవి, ఎంపీఓ బత్తిని కిరణ్ కుమార్, ఏఈ లు నిరంజన్ రెడ్డి, జ్ఞానేశ్వరి, లక్ పతి, ఇందుర్తి క్లస్టర్ పశువైద్యాధికారి సాంబరావు, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, శ్రీలక్ష్మి, అరుణ్, నరేష్, సుమంత్, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదా రులపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

## బంగారం ధరలతో పోలిస్తే డైమండ్ ధరల్లో ఎక్కువగా స్థిరత్వం ఉంటుంది

**అనంత నారాయణ హరిహరన్ దమాస్ జ్యువెలరీ సీఈవో**



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** డైమండ్‌లోని పారదర్శకతను, క్వాలిటీని, గ్రేడింగ్‌ను కొలిచేందుకు పంజగుట్ట ప్రధాన రహదారిలోని ప్రణవ వన్ టవర్స్‌లో ఎస్‌జీఎల్ సంస్థ తన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. బంగారం ధరలతో పోలిస్తే డైమండ్ ధరల్లో ఎక్కువగా స్థిరత్వం ఉంటుందని దమాస్ జ్యువెలరీ సీఈవోఓ అనంత నారాయణ హరిహరన్ అన్నారు. ఇర్రంమంజిల్‌లోని ప్రణవ వన్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌జీఎల్ డైమండ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఆయన ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కంపెనీ అయిన ఎమరాల్డ్ అధినేత శ్రీనివాసన్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రాల అమ్మకాల్లో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబాద్ ఉందని అన్నారు. ఇటువంటి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల వల్ల వజ్రాల నాణ్యత, గ్రేడింగ్ పరిశీలించుకునేందుకు వినియోగదారులకు ఎంతో సులభంగా ఉంటుందని ఇది మరింత పారదర్శకతకు ఉపయోగపడుతుందని అన్నారు.ఎస్‌జీఎల్ సంస్థ డైరెక్టర్ చిరాగ్ సోని మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే ఇది అతి పెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అని ఈ సెంటర్‌లో డైమండ్ యొక్క క్వాలిటీతో పాటు గ్రేడింగ్‌ను పరీక్షించుకోవచ్చుని తెలిపారు. సామాన్యులు ఎవరైనా కూడా ఈ సెంటర్‌ను అపాయింట్‌మెంట్ బుక్ చేసుకొని వచ్చి డైమండ్‌ను ఏ విధంగా పరీక్షిస్తారు.ఎలా గ్రేడింగ్ చేస్తారు అనే విషయాలను తెలుసుకోవచ్చునని అన్నారు.ఇది డైమండ్ గురించి తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.ఇప్పటికే ఆటోమెటిక్ గ్రేడింగ్ సిస్టమ్‌తో డైమండ్ నాణ్యతను కొలుస్తున్నప్పటికీ ఏఐ వల్ల మరింత లోతుగా విశ్లేషించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జీల్ సహ వ్యవస్థాపకురాలు షిరిన్ బందుకాల్వ, నేషనల్ హెడ్ వరుణ్ శెట్టి, వసుంధర డైమండ్ గ్రూప్ ఫౌండర్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## ఎకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోవాలి

**సీఎం రేవంత్ రెడ్డికి చిన్న రావిరాల సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ విజ్ఞప్తి**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 06(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం చిన్న రావిరాల గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని బండ రావిరాల లో ఏర్పాటు చేయ తలపెట్టిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలంటూ చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి వినూత్నంగా చేతిలో తెల్ల కాగితంపై చిన్న రావిరాల, బండ రావిరాల గ్రామాల్లో ఏకోటౌన్ డంపింగ్ యార్డ్ వద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కోహెడ గ్రామపంచాయతీ పరిధిలో అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకిషన్ గౌడ్ ప్రజా జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ తమకు వద్దు అని, డంపింగ్ యార్డ్ ద్వారా వెలుపడే విషవాయువుల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, పర్యావరణం కలుషితమవుతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తమ గ్రామాల ప్రజల ఆవేదనను పెద్ద మనసుతో అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ తెలిపారు.

## గంజాయి సాగు గుట్టురట్టు.. నలుగురు అరెస్ట్



**చేవెళ్ల, జూన్ 6(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కల సాగు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు చేవెళ్ల గ్రామంలోని చైత్ర రెస్టారెంట్ వెనుక ఉన్న ప్రీకాస్ట్ వాల్ తయారీ ప్రాంగణంలో పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. పంచులు, క్లూస్ టీం సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో అక్కడ నివాసముంటున్న నలుగురు వ్యక్తుల గదుల్లో ఒక ఎండిపోయిన గంజాయి మొక్క, ఒక సగం ఎండిన గంజాయి మొక్కను గుర్తించారు. అనంతరం గదుల వెనుక భాగాన్ని పరిశీలించగా మరో పచ్చి గంజాయి మొక్కను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మొక్కలను ఎమ్మార్వో, ఎంఏవో, పంచులు, క్లూస్ టీం సమక్షంలో తూకం వేయగా ఎండిన, సగం ఎండిన మొక్కల బరువు కలిపి సుమారు 2.100 కిలోలు, పచ్చి మొక్క బరువు సుమారు 1.050 కిలోలు ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం వాటిని చట్టపరమైన విధానాల ప్రకారం సీజ్ చేసి సీల్ వేశారు. ఈ కేసులో బీహార్ రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి పై ఎన్ డి పిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల సాగు, వినియోగం, విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్-100/112కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com